ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వేసవిలో సరదాగా..

- వేసవి శిక్షణ శిబిరాలతో మానసిక వికాసం
- విద్యార్థులకు నచ్చిన అంశాలపై నైపుణ్య శిక్షణ
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

7



జాతీయ రహదారుల విస్తరణతో..

అభివృద్ధికి బాటలు..

- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ




జాతీయ రహదారి మ్యాప్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేస్తామని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అన్నారు. సోమవారం కుమరం భీం జిల్లాలోని కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వరకు 3,900కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నాలుగు వరుసల జాతీయ రహదారిని ప్రారంభించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు పడతాయని రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. - ఆసిఫాబాద్/ ఆసిఫాబాద్‌రూరల్

8

ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్లు



- ఈ నెల 21తో ముగియనున్న గడువు
- షెడ్యూల్ ప్రకటించిన ఉన్నత విద్యా మండలి
- మూడు దశల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు
- వచ్చేనెల 30 నుంచి ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు

మంచిర్యాల, మే 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన ఈ నెల 2న షెడ్యూల్ విడుదల చేశారు. 'దోస్త్' ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో బకెట్ సిస్టమ్, రిజర్వేషన్లతో ప్రవేశాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 908 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లోని 3,93,467 సీట్ల కోసం తొలి దశ రిజిస్ట్రేషన్లు ఈ నెల 3 నుంచి ప్రారంభమై, మూడు విడతల్లో కొనసాగనున్నాయి. అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాగానే జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకుంటే, మార్కుల ఆధారంగా ప్రవేశాలు చేపడతారు.

జిల్లాలో ఏడువేల సీట్లు అందుబాటులో....

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మొత్తం 7,500 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. జిల్లా మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి పట్టణాల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రైవేటు కళాశాలలు 15 వరకు ఉన్నాయి. డిగ్రీ స్థాయిలో అన్ని గ్రూపుల్లో చేరేందుకు విద్యార్థులు 'దోస్త్' ద్వారా దరఖాస్తులు చేసుకోవలసి ఉంటుంది. ఇందు కోసం వెబ్ సైట్ https://dost.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు మొదటి దశలో రూ. 200 ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆధార్‌లింక్ ఉన్న మొబైల్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో తమ హాల్‌టికెట్ నంబర్ (యూజర్‌ఐడీ) ద్వారా...

(తరువాయి 7లో)

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధించి సంబంధితశాఖ అధికారులు సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలను చేపట్టాలని కలెక్టర్ కుమార్‌దీపక్ సూచించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరిక్రిష్ణలతో కలిసి దరఖాస్తుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన చంద్రమౌళి తమకు గ్రామ శివారులో ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించారని దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్‌లో షెటర్ల లబ్ధిదారులు తాము వ్యాపారం చేసుకునే స్థలాన్ని అప్పగించినప్పుడు తమకు షెట్టర్లను ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు వ్యాపారం చేసుకునే వరుసలో రూములు ఇప్పించాలని పలువురు వ్యాపారులు కోరారు. నస్పూర్ కు చెందిన లలిత తాను మీసేవా ఏర్పాటుకు అర్హత కలిగి ఉన్నానని, అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల చెరువు సంబంధించి ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లను నిర్ణయించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతినిధులు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చేస్తామన్నారు.

భూభారతితో సమస్యల పరిష్కారం

- కలెక్టర్ కుమార్ దీపక్



అర్జిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

భీమారం, మే 5 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి చట్టంలో సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఇందులో భాగంగా ఎంపిక చేసిన పైలెట్ మండలంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సోమవారం భీమారం మండలం ఆరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బూరుగుపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సదానందంతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో ఆర్జీదారుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు నియమించిన బృందాల ద్వారా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామసభలు నిర్వహించి నిర్ణీత నమూనాలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. గ్రామసభకు 2 రోజుల ముందే గ్రామాల్లో ప్రజలందరికి తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులు పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తు దారులకు మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, దరఖాస్తులు స్వీకరించి రశీదు జారీ చేయడంతో పాటు వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన దరఖాస్తులు తీసుకునే చర్యలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆరేపల్లి గ్రామంలో పర్యటించి తాగునీటి వనరులు, ప్రజలకు నీరు అందుతున్న తీరును పరిశీలించారు. వేసవి అయినందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం నీటిని సరఫరా చేయాలని సూచించారు. గ్రామంలోని కొన్ని ఇండ్లకు తాగునీరు రావడం లేదని పలువురు మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా రెండు రోజుల్లో సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెక్నాలజీతోనే అభివృద్ధి

- విద్యార్థులు సాంకేతిక రంగంలో ముందుండాలి
- ఎంపీ వంశీకృష్ణ



పరికరాలను పరిశీలిస్తున్న ఎంపీ వంశీకృష్ణ

మందమర్రి టౌన్, మే 5(ఆంధ్రజ్యోతి) : అడ్వాన్స్ టెక్నాలజీతోనే విద్యార్థులు అభివృద్ధిపథంలో ముందుంటారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సందర్శించారు. సెంటర్లోని పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆయన నిర్వాహకులతో టెక్నాలజీ శిక్షణ ఉపకరణాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ఈ సెంటర్లో ఉన్నటువంటి టెక్నాలజీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఈ సెంటర్ కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతున్నాయని, ఆ దిశగా కూడా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. భారతదేశం కూడా ప్రపంచ దేశాలతో సాంకేతిక రంగంలో పోటీ పడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. మొదటిసారి సందర్శించిన ఎంపీకి కలెక్టర్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.

- ఏటీసీ సెంటర్లో ఎంపీ వంశీకృష్ణ సోమవారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పేర్కొన్నారు. సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

జిల్లాలో స్వల్ప భూకంపం..



జన్నారంలో భయంతో బయటకు వచ్చిన ప్రజలు

జన్నారం, మే 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సాయంత్రం 6.53 గంటలకు భూమి కంపించింది. దీంతో మండలంలోని ప్రజలు ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. భయాందోళనకు గురయ్యారు. 3 నుంచి 6 సెకన్ల వరకు భూకంపం రావడంతో ప్రజలందరు ఇళ్ల నుంచి రోడ్లపైకి వచ్చారు. మండలంలోని పలు సీసీ కెమెరాల్లో భూ ప్రకంపనలు రికార్డు అయ్యాయి. సుమారు అన్ని గ్రామాల్లో భూమి కంపించినట్లు తెలిసింది.

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట పట్టణంతో పాటు చుట్టు పక్కల కొన్ని గ్రామాల్లో సోమవారం సాయంత్రం కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించింది. భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఏంజరుగుందో అర్థం కాక ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీసారు. సుమారు నాలుగు నుంచి ఐదు సెకండ్ల పాటు భూమి కంపించిన వీడియోలు అక్కడక్కడ సీసీ కెమరాల్లో నమోదు అయ్యాయి.

అధికారులూ..నిర్లక్ష్యం వీడేది ఎన్నడు

అధికారులు మారినా నోటీసుబోర్డుపై తొలగించని పేర్లు

కాసిపేట, మే 5 (ఆంధ్రజ్యోతి): కాసిపేట మేజర్ గ్రామ పంచాయతీలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కినిపిస్తోంది. పౌరసమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకునేందుకు పంచాయతీ గోడల పై అధికారుల పేర్లను రాయించారు. కానీ ఆ అధికారులు బదిలీపై ఏళ్ల గడుస్తున్నా నోటీసుబోర్డుపై మాత్రం పేర్లు తొలగించకపోవడం విమర్శలకు తావిస్తోంది. అప్పిలేట్ అధికారిగా ఉన్న అప్పటి ఎంపీడీవో ఎంఏ అలీం రెండేళ్ల క్రితం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలానికి బదిలీ అయ్యారు. ఎంపీడీవో అలీం ఈ ఏడాది జనవరిలో గుండెపోటుతో మృతి చెందాడు.

అయినప్పటికీ ఆయన పేరును అలాగే కొనసాగిస్తున్నారు. సహాయక పౌరసమాచార అధికారిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి ఎల్. మౌనిక బదిలీ అయి రెండేళ్లు దాటింది. అయినప్పటికీ వీరిపేర్లు నోటీసుబోర్డుపై అలాగే దర్శన మిస్తున్నాయి. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించే క్షేత్ర స్థాయి అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామ పంచాయతీల్లో నోటీసు బోర్డుపై ఉన్న పేర్లను తొలగించి ఇప్పుడు పని చేస్తున్న అధికారుల పేర్లు రాయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పాత అధికారుల పేర్లతో ఉన్న బోర్డు

అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



మామిడి తోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నెన్నెల, మే 5 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలతో నష్టపోయిన బాధితులు అధైర్యపడొద్దని ఆదుకొంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం మండలంలో ఆయన పర్యటించారు. ఈదురుగాలులకు ధ్వంసమైన ఇల్లు, దెబ్బతిన్న మామిడి తోటలు, వరి పొలాలను పరిశీలించారు. ప్రకృతి కన్నెర చేయడంతో అపార నష్టం జరగిందని, రైతులు అధైర్యపడొద్దన్నారు. నష్ట పోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే చేపడుతున్నారన్నారు. పూర్తి నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నష్ట తీవ్రతను వివరిస్తామన్నారు. నష్ట పోయిన ప్రతీ ఒక్కరికీ పరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. సత్వరం సర్వేను పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ గౌడ్, నాయకులు హరీష్ గౌడ్, మల్లాగౌడ్, సింగతి తిరుపతి, తోట శ్రీనివాస్, ఉన్నారు.

బహిరంగ సభకు తరలిన నాయకులు

కోటపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి) : కొమురంభీంఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభకు కోటపల్లి మండలం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, ఉపాధ్యక్షుడు పున్నంచంద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, బూత్ అధ్యక్షులు సభకు తరలి వెళ్లారు.

దండేపల్లి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బహిరంగ సభకు దండేపల్లి మండల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన మంచిర్యాల నుంచి వాంకిడి మధ్యలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారుల ప్రారంభోత్సవానికి వస్తున్న కేంద్ర మంత్రులు నితీన్ గడ్కర్, కిషన్‌రెడ్డి, సంజయ్ పర్యాటన సందర్భంగా బీజేపీ నాయకులు బహరంగ సభకు మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు.

మందమర్రి టౌన్ : పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో కేంద్ర మంత్రి సభకు తరలి వెళ్లారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రగతితో పాటు సంక్షేమానికి కృషి చేస్తుందని, శ్రీరాంపూర్ నుంచి వాంకిడి వరకు 3900 కోట్లతో రహదారి ప్రారంభించి జాతికి అంకితం చేయబోతున్నట్లు చెప్పారు.

శ్రీరాంపూర్‌లో రక్తదాన శిబిరం

శ్రీరాంపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌కు చెందిన 17వవార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎండీ రఫీక్‌ఖాన్ పుట్టిన రోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రైవేటు పాఠశాలల సంఘం నస్పూర్ మండల అధ్యక్షుడు నస్పూర్ మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రఫీక్‌ఖాన్ మాట్లాడుతూ, తన 40వజన్మదినంను పురస్కరించుకొని 40మంది యువకులు రక్తదానం చేసినట్లు చెప్పారు. అలాగే పేదలకు అన్నదానం చేసినట్లు తెలిపారు. అనంతరం యువకులకు ప్రశంసాపత్రాలు అందించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సయ్య, విజయ్, తలసేమియా, సికిల్ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' సిబ్బంది ఆందోళన విరమణ

- వేతనాలు విడుదల, ఇతర సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క హామీ
- హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది

6

కేంద్ర మంత్రికి ఘనస్వాగతం...



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

మంచిర్యాల, మే 5 (ఆంధ్రజ్యోతి): చంద్రాపూర్-మంచిర్యాల జాతీయ రహదారి 363 శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆసిఫాబాద్ జిల్లాలో ఘనస్వాగతం పలికారు. హెలికాఫ్టర్ దిగిన వెంటనే ఎమ్మెల్యే కేంద్ర మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అక్కడికి వచ్చిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్కలకు సైతం ప్రేంసాగర్‌రావు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

కేంద్రమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన ఎంపీ..

ఎన్‌హెచ్-363 శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల-మంచిర్యాల ఎన్‌హెచ్-53 జాతీయ రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ ఎంపీ వినతి పత్రం అందజేశారు. అలాగే చెన్నూరు జోడు వాగుల ప్రాంతంలో రవాణా సమస్యలు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి మద్దతు నివ్వాలని కోరారు.

రహదారుల అభివృద్ధికి కృషి చేయాలి

బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ సోమవారం కేంద్రం మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే వినోద్ వినతిపత్రం అందజేశారు. వాంకిడి నుంచి మంచిర్యాల మధ్య నిర్మించిన జాతీయ రహదారి363 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి పలు రహదారుల అభివృద్ధి చేయాలని సూచించారు. భీమిని గ్రీన్‌ఫీల్డ్ హైవేకు కృషి చేయాలని, తాండూర్ బోయపల్లి వరకు జాతీయ రహదారి మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టణంలోని వైజంక్షన్ వద్ద రీలింగ్ ఏర్పాటు చేయాలని, తాండూర్ పెట్రోల్‌బంక్ దగ్గర హైలెవల్ అండర్‌బ్రిడ్జీ ఏర్పాటు చేయాలని వినతిలో పేర్కొన్నారు.

మందమర్రి టౌన్ : పాలక వర్గం లేని మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరపాలని కోరుతూ నితిన్ గడ్కరికి బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. 50వేలకు పైగా జనాబా ఉండగా ఎన్నికలు లేకపోవడంతో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. ఎన్నికలతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. 117 చట్టాన్ని ఎత్తివేయాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొడ్డ మోమన్, మల్యాల రాజమల్లు, మోహన్, దురారాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ మిషన్ కార్యక్రమం పరిశీలన

గర్మిళ్ల, మే 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమాన్ని పాత ఎన్‌జీవో స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ జావిద్ సోమవారం పరిశీలించారు. జిల్లాలోని సిటీ న్యూరో ఆసుపత్రి, అమృత ఆసుపత్రి, మెడిమార్ట్ ఫార్మసీ, పల్లవి ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రయోజనాలను తెలియజేస్తూ ప్రతి ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను ఏబీడీఎం మార్గదర్శకాలకు అనుగుణంగా నమోదు చేసు కోవాలన్నారు. వివరాలను అబాకార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో వైద్యులు రమేష్, చరణ్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, నరేష్, ప్రశాంతి, ప్రవళిక, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శించాలి

కాసిపేట, మే 5 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను అధికారులు నోటీసుబోర్డుపై ప్రదర్శించాలని కోరుతూ ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అటుకపురం రమేశ్ ప్రజావాణిలో విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం బేస్‌మెంట్ ద్వారానే ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. కాసిపేట మండలం ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం ఇళ్లు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగితే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామన్నారు.

'ఉపాధి' సిబ్బంది
ఆందోళన విరమణ

వేతనాలు విడుదల, ఇతర సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క హామీ

హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది



వాంకిడి, మే 5 (ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది చేస్తున్న ఆందోళనను సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క హామీతో విరమించారు. నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడం, ఉద్యోగ భద్రత, పేస్కేల్ అమలు చేయకపోవడంతో గతనెల 29న అధికారులకు వినతిపత్రాలు అందిస్తూ వస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ఈ నెల 12 తేదీల్లో పెన్‌డౌన్ చేపట్టారు.

3వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపగా 5వ తేదీన ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో నిరసన చేపడతామని, 6న ఉపాధిహామీ పనులు నిలిపివేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క రాష్ట్ర జేఏసీ నాయకులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. మార్చి నెల వరకు వేతనాలు విడుదల చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సోమవారం ఈజీఎస్ సిబ్బంది సమ్మె విరమించి విధుల్లో చేరారు.

పనుల పర్యవేక్షణలో కీలకం....

ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనుల్లో సిబ్బంది కృషి కీలకంగా ఉంది. ప్రధానంగా మరుగుదొడ్ల నిర్మాణం, భూ అభివృద్ధి పనులు, తెలంగాణకు హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్, మల్టీ లెవెల్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతివనాలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణాలు, ఇలా అనేక పనులను ఈజీఎస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, కంప్యూటర్ ఆపరేటర్లు, హెచ్ఆర్ మేనేజర్లు, డీటీటీలు ఇలా వివిధ విభాగాల్లో సిబ్బంది పని చేస్తున్నారు. జిల్లాలో ఉపాధిహామీ పథకంలో భాగంగా మొత్తం 320 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. 150 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు, 74 మంది టీఏలు, ఆరుగురు ఈసీలు, 37 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 11 మంది ఏపీవోలు, 41 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరికి నాలుగు నెలల నుంచి జీతాలు రావడంలేదు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి కూలీకి పనులు కల్పించేందుకు శ్రద్ధ చూపుతు న్న అధికారులు ఉపాధి సిబ్బందికి వేతనాలు సకాలం లో ఇప్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఈజీఎస్ సిబ్బంది ఆరోపిస్తున్నారు. 2006లో పథకం ప్రారంభం అయినప్పటి నుంచి విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత, సేస్కేల్ అమలుకు నోచుకోవడం లేదని ఈ విషయంలో పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందన్న అసంతృప్తి సిబ్బందిలో వ్యక్తం అవుతోంది.

నాలుగు నెలలుగా ఇబ్బందులు

ఉపాధిహామీ పథకంలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి ఫిబ్రవరి నుంచి వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సకాలంలో వేతనాలు రావడంలేదని, ఉద్యోగ భద్రత, పేస్కేల్ అమలు చేయడంలేదని ఆవేదన చెందుతున్నారు. ఇంటి పోషణ, అద్దెలు, ఈఎంఐలు, పాఠశాల ఫీజులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. కార్యాలయాలకు వెళ్లేందుకు వాహనాలకు పెట్రోల్, బస్సుచార్జీలు కూడా ఉండడం లేదంటున్నారు. మరోవైపు గ్రామీణాభివృద్ధి (సెర్ప్) శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తున్న ప్రభుత్వం తమనెందుకు పట్టించుకోవడంలేదని ఈజీఎస్ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.

మంత్రి హామీతో సమ్మె విరమణ

గోగు మల్లయ్య, ఈజీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు



ఉపాధిహామి సిబ్బంది చేస్తున్న సమ్మెను మంత్రి సీతక్క హామీ మేరకు విరమించాము. సిబ్బందికి రావాల్సిన వేతనాలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి సీతక్క రాష్ట్ర జేఏసీ నాయకులతో జరిపిన చర్చల్లో హామీ ఇవ్వడంతో సోమవారం సమ్మె విమరించి విధుల్లో చేరుతున్నాము.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

వేమనపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం పట్టుకున్నట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. ముల్కలపేట మత్తడి వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కేతనపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యాజమానులు గురుండ్ల సంతోష్, చెన్నూరు సాలయ్య, డ్రైవర్ టకిరె పున్నంపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంసీసీ కంపెనీలో మోటర్ చోరీ

మంచిర్యాలక్రైం, మే 5 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం ఎంసీసీ కంపెనీలో వైట్ మోటారు చోరికి గురైనట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వైట్‌మోటార్ విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుంది. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎంసీసీ కంపెనీలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఎంసీసీ కంపెనీ గోడదూక వైట్‌మోటార్‌తో పాటు కాపర్‌వైరును దొంగలించినట్లు వాచ్‌మెన్ రాజుకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

శ్రీరాంపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం... కొత్తరోడ్డుకు చెందిన నాగిళ్ల శ్రీకాంత్(30) నస్పూర్ మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేసేవాడు. ఇటీవల ఉద్యోగం పోయింది. ఆర్థిక, కుటుంబ సమస్యలతో రెండు రోజుల క్రితం ఉరివేసుకున్నాడు. అతనికి ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో అతని తండ్రి మధునయ్య ఇంటికి వెళ్లి చూడగా ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

వాంకిడి, మే 5(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని బోర్ద గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేటాక శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం బోర్ద శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మెరకు పెకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని ఆదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 17,500నగదును స్వాధినం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే 100కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు



వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

వాంకిడి, మే 5 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని ఖేడేగాం, కోలాంగూడ గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరంతో బాధపడుతున్న 14 మందికి రక్తనమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రవిదాస్, సిబ్బంది రత్నమాల, సునీత, తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

- ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



శిక్షణా కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎంపీ వంశీకృష్ణ, పక్కన కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ మే 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ డిపార్టుమెంట్ (టాస్క్) ద్వారా ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించే నైపుణ్యత కోసం శిక్షణ అందిస్తున్నట్లు ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టాస్క్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అర్హత కలిగిన యువతకు నెలరోజుల పాటు పరిశ్రమకు సంబంధించి నైపుణ్యాలను అందిస్తే వారి ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. శిక్షణలో భాగంగా మొదటి విడతలో 40 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేసి సీసీ, జావా, పైథాన్, అప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసి ఉండాలన్నారు. శిక్షణ పూర్తి చేసిన అనంతరం నైపుణ్యంగల అభ్యర్థులకు ఉపాధి అవకాశాలకు సహాయం అందిస్తామన్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్‌ప్రతినిధి సాయికృష్ణ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉర్సు ఉత్సవాలు



సయ్యద్ తాలీబ్ అలీషా బాబా దర్గా

సిర్పూర్(టి), మే 5: మండల కేంద్రంలోని డౌనల్ ఏరియాలో ఉన్న సయ్యద్ తాలీబ్ అలీషా బాబా దర్గా ఉర్సు ఉత్సవాలకు సిద్ధమైంది. ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగే వేడుకలకు మహారాష్ట్రలోని అహిరి, చంద్రాపూర్, బల్లార్షా, తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, చెన్నూరు, ఆదిలాబాద్, కౌటాల, ఉట్నూరు తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. తొలి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, రెండో రోజు రాత్రి కవ్వాలి నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

'కాళేశ్వరం'పై కాంగ్రెస్ అసత్య ప్రచారం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

గర్మిళ్ల, మే 5 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తోందని, వీటిని ప్రజలు నమ్మవద్దని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాళేశ్వరం నది ఒడ్డున సోమవారం నిర్వహించిన ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు-వాస్తవాలు రౌండ్ టేబుల్ సమావేశంలో నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బొగ్గు పరిశ్రమలను కాపాడుకోవాలి



సమ్మె నోటీసు అందిస్తున్న జేఏసీ నాయకులు

శ్రీరాంపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): బొగ్గు పరిశ్రమలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. బొగ్గు పరిశ్రమల రక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, 4 లేబర్ కోడ్లు రద్దు, కనీస వేతనం రూ. 26 వేలు అందించుట, సమాన పనికి సమాన వేతనం, తదితర 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును నాయకులు సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డిప్యూటీ లేబర్ కమీషనర్ డి. శ్రీనివాసులును కలిసి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మె గురించి నోటీసు అందించినట్లు తెలిపారు. సింగరేణిలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అందించాలన్నారు. 44 లేబర్ కోడ్‌లను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి అమలు చేయడం సరికాదన్నారు. ఆయా డిమాండ్లు నెరవేర్చాలని సమ్మెకు పూనుకుంటున్నామని, సింగరేణి కార్మికులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య, టీఎస్‌యూఎస్ కార్యదర్శి కామెర గట్టయ్య, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి. రాములు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్‌సింగ్, ఎస్‌జీకేఎస్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు బోసు, ఏడుకొండలు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సింగరేణి కార్మికులు

శ్రీరాంపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న పలువురు కార్మికులు శ్రీవారి సేవలో తరించారు. గోవిందపతి శ్రీవారి సేవా సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడైన దొమ్మేటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గని కార్మికులు గత నెల 28న తిరుపతికి వెళ్లి సోమవారం వరకు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్‌లో సేవకు వెళ్తున్నట్లు వారు పేర్కొన్నారు. టీం లీడర్ రాజేందర్, స్పందన, సత్యప్రసాద్, నరేష్, శ్రీనివాస్, మోహన్, తదితరులతో పాటు 32 మంది సేవలో పాల్గొన్నవారిలో ఉన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు



కార్మికులకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నర్సింహారావు

కాసిపేట, మే 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ విధానం వల్ల కార్మిక హక్కులు కనుమరుగుకానున్నాయని సీఐటీయు ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు.సోమవారం కాసిపేట 2వ గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకరానున్న లేబర్‌కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వసారి అధికారంలోకి వచ్చాక దూకుడుగా వ్యవహరిస్తుంది. కార్మికులకు కొత్త హక్కులు ఇవ్వకపోగా చట్టబద్దంగా ఉన్నటువంటి హక్కులను తీసివేసేలా కొత్తకోడ్‌లను తీసుకరానుంది. ఇవీ అమలులోకి వస్తే భవిష్యత్‌లో పరిశ్రమలను నష్టాల్లో చూపెట్టి కార్మికులకు పట్టు పైసలకు ఎసరు పెట్టే అవకాశం ఉంది. సమ్మె చేసిన కార్మికులకు చేయించిన కార్మిక సంఘాలకు పెనాల్టీ వేసే విధానం అమలులోకి రానుందన్నారు. కార్మిక సంఘాల మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ కార్మికుల హక్కులను కాపాడడానికి ఒకేతాటిపైకి రావాలని కోరారు. అందుకే ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు యూనియన్లకు అతీతంగా పాల్గొనాలని కోరారు. సింగరేణికి వచ్చిన లాభాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటాలు తీసుకుంటున్నాయే కాని కొత్త గనులను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరూ ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్‌లో చేరిన కార్మికులకు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సురేశ్, మహేశ్, రాజేశ్, అరవింద్, సతీష్, మనోజ్, మురళి, చిలుక రాజేశ్‌లు కండువాలు కప్పారు. సమావేశంలో బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, అల్లీ రాజేందర్, బుద్దె సురేశ్, విద్యాసాగర్, నామని సురేశ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్



మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

మందమర్రి టౌన్, మే 5(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ తెలిపారు. ఆదివారం రాత్రి ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అన్నిరంగాల్లో దారుణంగా విఫలం అయిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిచేది ఐఎన్‌టీయూసీనే అన్నారు. ఇప్పటి నుంచే నూతన గనుల ఏర్పాటు కోసం పనిచేస్తున్నామన్నారు. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయాలని నివేదికలను తయారు చేశామని, త్వరలోనే ముఖ్యమంత్రికి నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. కొత్త గనులతోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు కార్మిక సమస్యలపై దృష్టి పెట్టాలని, గుర్తింపు సంఘం వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. పనిచేసే వారికి శ్రమశక్తి అవార్డు లభిస్తుందన్నారు. నరేందర్‌కు శ్రమ శక్తి అవార్డు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, మిట్ట సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం..

మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు అందుకున్న రాంశెట్టి నరేందర్‌ను ఆదివారం రాత్రి సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిచైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ నరేందర్‌కు అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మాట్లాడుతూ తాను ఈ స్థాయికి చేరుకోవడానికి ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ తోడ్పాటు అందించారని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన టీజీఈజేఏసీ నాయకులు

గర్మిళ్ల, మే 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ (టీజీఈజేఏసీ) నాయకులు సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గడియారం శ్రీహరి, వనజా రెడ్డి, మల్లయ్య, రామ్మోహన్, చక్రపాణి, బాపురావు, కేశవులు, గోపాల్ పాల్గొన్నారు.

ఓంకార్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

నెన్నెల, మే 5 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా ముచ్చాపూర్‌లో ఈ నెల 12న నిర్వహించే మాజీ ఎమ్మెల్యే ఓంకార్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంసీపీఐయూ పార్టీ వ్యవస్థాపకులు ఓంకార్ శత జయంతి ఉత్సవాల గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ముద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని ఆయన ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. శత జయంతి సభకు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీ డబ్ల్యూ ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మీ, కామెర పద్మ, దుర్గం రాజేశ్వరి, గొల్లపల్లి లింగన్న, రాంటెంకి దేవాజీ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఉద్యోగుల నిరసన

బెల్లంపల్లి, మే5 (ఆంధ్రజ్యోతి): వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ప్రభుత్వం చెల్లించడం లేదని సోమవారం ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్నామని గత మూడేళ్లుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదన్నారు. వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే మూడు నెలల వేతనాలను విడుదల చేయాలని లేని యెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ రవి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు దుర్గా ప్రసాద్, మహేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిమ్మరసం పంపిణీ

మందమర్రిరూరల్, మే 5 (ఆంధ్రజ్యోతి) : వేసవిని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం కార్యాలయానికి వచ్చిన వారికి తహసీల్దార్ సతీష్‌కుమార్ నిమ్మరసం పంపిణీ చేశారు. కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గుర్తింపు కార్డులు

మందమర్రిరూరల్, మే 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు గుర్తింపు కార్డులను త్వరలోనే రైతులకు అందిస్తామని ఏఈవో ముత్యం తిరుపతి పేర్కొన్నారు. సోమవారం సారంగపల్లి గ్రామంలో రైతుల గుర్తింపు నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఆధార్ తరహాలో 11 నెంబర్లతో కూడిన గుర్తింపు కార్డును కేంద్రం రైతులకు అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం అవుతుందన్నారు.

ఆవిర్భావ వేడుకలు

గర్మిళ్ల, మే 5 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని విన్నర్స్ అకాడమీలో సోమవారం తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 8వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సైకాలజిస్టు రంగు వేణు కుమార్ కేక్ కట్ చేశారు. పద్మచరణ్, గుండేటి యోగేశ్వర్, సుమనచైతన్య, మొగిలి, రజిత, కవిత, నాగరాజు పాల్గొన్నారు.

వేసవిలో సరదాగా..


వేసవి శిబిరంలో మాట్లాడుతున్న విద్యార్థిని (ఫైల్)

- శిక్షణ శిబిరాలతో మానసిక వికాసం
- విద్యార్థులకు నచ్చిన అంశాలపై నైపుణ్య శిక్షణ
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

కాసిపేట, మే 5 (ఆంధ్రజ్యోతి): ఏడాదంతా పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులకు వేసవి సెలవులు ఎంతో ఊరటనిస్తాయి. అలాగే కొందరు విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని విహార వినోద యాత్రలు, బంధుమిత్రుల ఇండ్లలో జరిగే శుభకార్యాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. విద్యార్థుల వేసవి సెలవులకు అంత ప్రాముఖ్య ఉంటుంది. కానీ ఈ ఏడాది ప్రభుత్వం వేసవి సెలవులను సైతం ఆసక్తి ఉన్న విద్యార్థులు మరింత ఆనందంగా గడిచిపోయే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలను అందుబాటులోకి తెచ్చింది. జిల్లా వ్యాప్తంగా 50 పాఠశాలలతో పాటు బాలికల కోసం నస్పూర్ కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 2 నుంచి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. వేసవి శిక్షణ శిబిరాలన్నీ విద్యార్థులతో కలర్ ఫుల్‌గా కనబడుతున్నాయి.

జిల్లాలో 50 పాఠశాలలు ఎంపిక...


విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను అందించేందుకు జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. అలాగే వీటితో పాటు జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలో చదివే బాలికల కోసం నస్పూర్ కేజీబీవీని ప్రత్యేక పాఠశాలగా ఎంపిక చేసి విద్యార్థులను రెసిడెన్షియల్‌లో ఉంచి ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నారు. ప్రధానమంత్రి స్కూల్ రైజింగ్ ఇండియా, స్కూల్స్ 16, జడ్పీహెచ్ ఎస్‌లు 26, తెలంగాణ మోడల్‌స్కూల్ మందమర్రి, మంచిర్యాల, కోటపల్లి, కాసిపేటలను ఎంపిక చేయగా ప్రత్యేకంగా బాలికల కోసం బెల్లంపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, మందమర్రి పాలచెట్టు ఏరియా బాలికల పాఠశాలను ఎంపిక చేశారు. ప్రతి పాఠశాలలో వంద మంది విద్యార్థులు మించకుండా అడ్మిషన్లు తీసుకున్నారు.

ఈ శిక్షణ తరగతులు ఈ నెల 2 నుంచి 15 వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయి. ఉదయం 8 గంటల నుంచి ఉదయం గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. విరామ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారు.

వేసవి శిబిరాలు మనోధైర్యాన్ని పెంచుతాయి..


డీఈవో యాదయ్య

వేసవి శిబిరాల్లో విద్యార్థుల్లో మానసిక వికాసంతో పాటు మనోధైర్యాన్ని పెంచుతాయి. ఆత్మ విశ్వాసం పెంపొందించే కథలతో పాటు ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల సాధన, వినోదాలు, సరదాలు, పాటలు, ఆటలు ఇలా ఎన్నింటినో నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ వేసవి వినోద కార్యక్రమాలు విద్యార్థులను మళ్లీ బడికి సంసిద్ధులను చేయడం కోసం ఉపయోగపడతాయి. మంచి ఆహ్లాదకరమైన వాతావరణం, పాఠశాల పట్ల విద్యార్థులకు ఆకర్షణ నిలుపాలని ఈ శిబిరంలో తెలియజేస్తాం. ప్రతి విద్యార్థి కూడ వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.



ఆటపాటలకే అధిక ప్రాధాన్యం...

విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న కళలను గుర్తించి ప్రోత్సహించే విధంగా వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ పాఠ్య, పాఠ్యే తర విషయాలను అందిస్తున్న వేసవి సెలవులను విద్యార్థు లంతా అందిపుచ్చు కోవాలని అధికారులు సూచిస్తున్నా రు. తరగతి గదుల్లో నేర్చుకొని ఎన్నో విషయాలను శిక్షకులు నేర్పిస్తారు. స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్‌మార్ఫ్, డ్యాన్స్, మ్యూజిక్, యోగా, మెడిటేషన, కంప్యూటర్ కోచింగ్, పె యింటింగ్ ఇలా విద్యార్థుల ఆసక్తిని బట్టి ఆయారంగాల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందిందుకు శిక్షణ ఇస్తారు. అలాగే పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా కార్యక్రమాలు క్రీడలు, ఇతర రంగాల్లో రాణిం చేందుకు ఈ శిక్షణ దోహదపడుతుంది. పిల్లలు ఎండలో తిరిగి అనారోగ్యాల భారినపడకుండా ఉండే విధంగా ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్లు..

(5వ పేజీ తరువాయి)

లాగిన్ కాగానే ఆరు అంకెలుగల పాస్ వర్డ్ వస్తుంది. ఇందులో డిగ్రీలో ఉన్న ఏదైనా సబ్జెక్ట్ కోసం ఆప్షన్స్ ఇచ్చే అవకాశం ఉంది. తెలంగాణలోని ఎనిమిది యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొందేందుకు ఈ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది.

మూడు దశల్లో అడ్మిషన్ ప్రక్రియ..

మొదటి దశలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూ ర్తికాగానే ఈ నెల 29న సీట్ల కేటాయింపు అనంతరం 30 నుంచి జూన్ 6వ తేదీ వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక అనంతరం వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకునేందుకు ఈ నెల 10 నుంచి 22 వరకు గడువు ఉంది. మూడో దశలో సీట్ అలాట్‌మెంట్ ఇదే నెల 29న ఉంటుంది. సీట్ల కేటాయింపులో విద్యార్థులకు అనుకూలమైన కళాశాల లేదా కోర్సు రానిపక్షంలో తిరిగి వెబ్ ఆప్షన్స్‌కు వెళ్లే వెసులుబాటు కూడా ఉంటుంది. ఇందులో భాగంగా ఈ నెల 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, జూన్ 9న వెబ్ ఆప్షన్లకు వెళ్లవచ్చు. జూన్ 13న సీట్ల కేటా యింపు, జూన్ 18 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది. అలాగే మరో విడుత కూడా అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా జూన్ 13 నుంచి 19 వరకు రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, వెబ్ ఆప్షన్లు ఇచ్చుకొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉండగా, 28 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 24 నుంచి 28 వరకు సీట్లు పొందిన విద్యార్థులంతా ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి విద్యార్థులకు ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు ప్రారంభమవుతాయి. పూర్తి వివరాల కోసం 'దోస్త్' జిల్లా కో ఆర్డినేటర్ ఎం కుమారస్వామిని 9963104959 నంబర్‌లో సంప్రదిస్తే అడ్మిషన్ ప్రక్రియలో అవసరమైన సమాచారం లభిస్తుంది.

విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ


ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మే 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని, విద్యాభివృద్ధే ప్రభు త్వ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ క్రిష్ణ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సోమవారం పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ సంక్షేమశాఖ పరిధిలో గల పాఠశాలలు, కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అల్పాసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరిలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఎంపీ మాట్లాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని ఎంపీ, కలెక్టర్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

ఎమ్మెల్యే గడ్డం వినోద్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, మే5 (ఆంధ్రజ్యోతి): రైతులు భూసారాన్ని తగ్గించుకోవడానికి పంట మార్పిడి చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం మండలంలోని పాత బెల్లంపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మే 5 నుంచి జూన్ 13 వరకు జిల్లాలోని వివిధ గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యూరియా వాడకాన్ని తగ్గించడం, అవసరం మేరకే రసాయనాలను వినియోగించడంపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శివ క్రిష్ణ మాట్లాడుతూ సాగు ఖర్చును తగ్గించడం, అవసర మేరకే రసాయనాలు వినియోగించడం రైతులు తమ పంట సాగు విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా వ్యావ సాయాధికారి కల్పన, నరేందర్, ప్రేంకుమార్, అర్చన, కేవీకే శాస్త్రవేత్తలు ప్రియాసుగంధీ, తిరుపతి, పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన బండి సదానందం


మంత్రి సీతక్కను సన్మానిస్తున్న సదానందం

మందమర్రి టౌన్, మే 5 (ఆంధ్రజ్యోతి) : కాగజ్‌నగర్ నియోజక వర్గంలో సోమవారం కేంద్ర రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి పర్యటన సందర్భంగా హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్కను అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదే విధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

హాజీపూర్, మే 5(ఆంధ్రజ్యోతి): రాపల్లి పునరావాస కాలనీలోని మండల తహసీల్దార్ కర్యాలయంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సాయంత్రం కార్యాలయ ఆవరణలో సిబ్బంది చెత్త కాగితాలను కుప్ప చేసి నిప్పు పెట్టి వెళ్లారు. రాత్రి సమయంలో ఈదురు గాలులు రావడంతో ఆ కుప్పలు కార్యాలయంలోకి వెళ్లే క్రమంలో స్థానికులు గమనించి మంటలను ఆర్పి వేశారు.

భీమినిలో క్షయ నిర్ధారణ శిబిరం

భీమిని, మే 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏసీఎఫ్ టీబీ యాక్టివ్ కేసు నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 35 మందికి పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ మాట్లాడుతూ ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యుడు అనిల్ కుమార్, సీహె చ్‌ఓ జలపతి, ఎల్‌టీ చెన్నకేశవ, హెచ్‌ఏ ఉమాశంకర్, ఏసీఎఫ్ వ్యాన్ టెక్నీషియన్ శ్రీకాంత్, రవికుమార్ పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని ప్రజా సంఘాల నిరసన

నస్పూర్, మే 5 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ జాతిని అంతం చేసే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరుపాలని ఆదివాసీ సంఘీభావ పోరాట వేదిక-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ ప్రకారం ఆదివాసీ చట్టాలను అమలు చేయాలన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరుపాలన్నారు. 1/70 చట్టాన్ని అమలు చేయకుండా ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఏలాంటి షరతులు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆది వాసీ సంఘం నాయకులు గంట సత్యం, గంజి రాజన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సీపీఎం నాయకులు సంకె రవి, ఏఐఎఫ్‌టీయు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రాజమల్లన్న, గొల్లకుర్మ పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నా యకులు దేవి సత్యం పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

నస్పూర్ ఎస్‌ఐకి పోలీస్ రియల్ హీరో అవార్డు..


సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్ఐ ఉపేందర్ రావు

నస్పూర్, మే 5 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ ఎస్ఐ ఉప్పతల ఉపేందర్‌రావుకు తెలంగాణ పోలీసు రియల్ హీరో అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఉపేందర్‌రావు ఇది వరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐగా పని చేస్తున్న సమయంలో గంజాయి కేసులో నిందితుడు పారిపోవడానికి ఎస్సారెస్పీ కాలువలోకి దూకాడు. నిందితుడు పక్కనే ఉన్న కాలువలోకి దూకి పారిపోతుండగా ఎస్ఐ ఉపేందర్ కాలువలోకి దూకి పట్టుకున్నారు. ఉపేందర్ ధైర్య సాహసాలకు గాను పోలీసు రియల్ హీరో అవార్డు లభించింది. ఉపేందర్‌ను డీజీపీ జితేందర్, పలువురు పోలీస్ అధికారులు అభినందించారు.

కుంగిన వంతెన..

పొంచి ఉన్న ప్రమాదం

దండేపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెబ్బనపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించతలపెట్టే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం వెళ్లే రోడ్డులో ఓగుట్ట పక్క గల డిస్ట్రిబ్యూటరీ ఉప కాలువపై ఉన్న కల్వర్టు వంతెన కుంగి కూలడానికి సిద్ధంగా ఉంది. కల్వర్టు కింద ఉన్న స్లాబ్ ఒకవైపు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ కల్వర్టు వంతెన గుండా ఇటీవల టిప్పర్లు నడవడంతో ఒకవైపు కల్వర్టు స్లాబ్ వంగిపోయింది. దీంతో వంతెన స్లాబ్ కూలడానికి సిద్ధంగా ఉంది. ఏదైనా ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.


ప్రమాదకరంగా ఉన్న వంతెన

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

మందమర్రి టౌన్, మే 5(ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీ అభివృద్ధికి తమ నాయకుడు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డులో ఎస్‌జీఎఫ్ నిధులు 6 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గత బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధి కుంటు పడిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే ఇప్పటికే మున్సిపాలిటీకి దాదాపు 50 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జమీల్, సొత్కు సుదర్శన్, రవి, విజయ్, బండి శంకర్‌గౌడ్, ఆంజనేయ గౌడ్, విజయ్, ఆలం శంకర్, కొత్తపల్లి రాములు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కనెక్షన్ కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు

తాండూర్, మే 5 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్‌నగర్ గ్రామ పంచాయతీలో మిషన్ భగీరత నల్లా కనెక్షన్ కోసం షిఫ్టింగ్‌కు మిషన్ భగీరథ సూపర్ వైజర్ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని సోమవారం ప్రజావాణిలో అధికారులకు మాజీ సర్పంచు క్రిష్టఫర్ ఫిర్యాదు చేశాడు. రాజీవ్‌నగర్ పరిధిలో ఉన్న బానయ్య ఇంటి వద్ద మిషన్ భగీరథ నల్లా కనక్షన్ షిప్పింగ్ కోసం సూపర్ వైజర్ రూ. 3,500 డిమాండ్ చేశాడని, ఉచితంగా ఇవ్వాల్సిన కనెక్షన్‌కు డబ్బులు డిమాండ్ చేయడం ఏంటని పేర్కొన్నారు. కేవలం జీపీ వారు మాత్రమే ఉచితంగా ఇస్తారని, నూతన కనెక్షన్ అయినా షిప్పింగ్ అయినా రూ. 3,500 ఇవ్వాల్సిందేనని సూపర్ వైజర్ తెలిపాడని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లకు డబ్బులు తీసుకోకుండా ఉచితంగా ఇచ్చేలా చూడాలని కోరారు.

గాలివాన బీభత్సానికి కూలిన చెట్లు


మందమర్రిలో గాలివాన బీభత్సానికి ఇంటిపై పడ్డ చెట్టు


వెంకటాపూర్‌లో రోడ్డుకు అడ్డంగా విరిగిని చెట్లు

మందమర్రి టౌన్, మే 5(ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షంతో చెట్లు నేలకొరిగాయి. అదే విధంగా పలువురు ఇంటి పైకప్పులు లేసిపోయాయి. కొన్ని చెట్లు విరిగి నివాసాలపై పడ్డాయి. పట్టణంలోని ఫిల్టర్‌బెడ్ ఏరియాలో బానోతు కుమార్ ఇంటి ముందు గల పెద్ద కూలిపోయింది. ఇంట్లో ఉన్న వారికి ప్రాణాపాయం తప్పింది. ఈదురు గాలుల వర్ష భీభత్సానికి చాలా వరకు ఇండ్లపై చెట్లు విరిగి పడ్డాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి పంట పూర్తిగా నేలరాలింది. దీంతో మామిడి రైతులు తమను ఆదుకోవాలని విన్నవిస్తున్నారు.

కాసిపేట: ఆదివారం రాత్రి వీచిన గాలి దుమారానికి వెంకటాపూర్; దేవాపూర్, మల్కపల్లిలో చెట్లు విరిగి నేలకూలాయి. అలాగే దేవాపూర్, పల్లంగూడ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో రాత్రంతా కరెంటు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కోతకు వచ్చిన వరి పంట గాలివాన బీభత్సానికి కోతకు వచ్చిన వరిపంట నేలకొరగడంతో రైతులు దిగాలు పడుతున్నారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన పంటను ప్రభుత్వం అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జైపూర్ : మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామ శివారులోని మామిడితోటలో రెండు రోజుల క్రితం వీచిన గాలి దుమారానికి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

విద్యుత్‌శాఖ అధికారులకు చెప్పినా స్తంభాలను సరి చేయడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు. వెంకట్రావుపల్లె గ్రామ శివారులో సుమారు 125 ఎకరాల మామిడి తోటలు ఉన్నాయి. ఈ విద్యుత్ స్తంభాల నుంచే విద్యుత్ సరఫరా అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. విద్యుత్ అంతరాయం వల్ల మామిడితోటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కింద పడిన స్తంభాలను సరి చేసి విద్యుత్ పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్‌పై అవగాహన

కౌటాల, మే 5 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం గుడ్లబోరి గ్రామంలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ)పై వ్యవసాయాధికారి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మనిషి గుర్తింపులాగానే ప్రభుత్వం భూమిపై హక్కుదారుడి పూర్తి వివరాలతో కూడిన కార్డును అందజేస్తోందని ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

జిల్లాలో స్వల్ప భూ ప్రకంపనలు

ఆసిఫాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రెబ్బెన మండలంలో సోమవారం స్వల్పంగా భూమి కంపించింది. సాయంత్రం 6.50 గంటలకు మండలంలోని గోలేటి ఓపెన్‌కాస్టు మైన్స్‌కు సమీపంలో భూ ప్రకంనలు చోటు చేసుకోగా, రిక్టారు స్కెల్‌పై 3.8గా నమోదు అయింది. జిల్లాలో భూ ప్రకంపనలు వచ్చిన విషయం తెలుసుకున్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సంబంధిత గ్రామాలకు బంధువుల యోగ క్షేమాలపై వాకబు చేసుకున్నారు. కాగా ఈ విషయమై అధికారులు ఇంత వరకు ధ్రువీకరించలేదు.

వేసవి శిబిరం ప్రారంభం



శిక్షణ శిబిరంను ప్రారంభిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

కాగజ్‌నగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఆదర్శనగర్‌లోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో స్వశోధన ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకరన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిబిరాన్ని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 6 వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్వశోధన్ ట్రస్టు కోఆర్డినేటర్ వెంకట్, ప్రబంధకారిణి సభ్యులు, జిల్లా సభ్యులు, ప్రధానాచార్యులు శ్రీవాణి, ద్వారకనగర్ ప్రధానాచార్యులు హితైష, ఆచార్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'లో వోల్టేజీతో సమస్యలు'

బెజ్జూరు, మే 5 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలో లో వోల్టేజీ విద్యుత్ సమస్యతో సోమిని గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఇళ్లలో కూలర్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ ఉపకరణాలు సక్రమంగా పనిచేయడం లేదని వాపోతున్నారు. త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం లేని కారణంగా సమస్య మరింత తీవ్రంగా మారుతుందన్నారు. వేసవి కాలం కావడం తో ఎండల తీవ్రతకు ఉక్క పోత పెరిగి విద్యుత్ వినియోగం అధికంగా పెరిగిందని, త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విద్యుత్ ఉపకరణాలు పూర్తిస్థాయిలో పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినియోగదారులు వాపోతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



బహిరంగ సభలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

- రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి
- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, పాల్గొన్న ప్రజలు

ఆసిఫాబాద్/ ఆసిఫాబాద్‌రూరల్, మే 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేస్తామని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వరకు 3,900 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నాలుగు వరుసల జాతీయ రహదారిని ప్రారంభించారు.ఈ సందర్భంగా నితిన్ గడ్కరి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు పడతాయని రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్థికంగా, సామాజికంగా కొంత వెనకబడి ఉందని ఈ ప్రాంతంలో జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ ఆలస్యం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో 32 జిల్లాల కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి జాతీయ రహదారుల అనుసంధానం చేస్తున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచారం వ్యవస్థ ఉంటే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నాలుగు వరుసల రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంచిర్యాల- తెలంగాణ/ మహారాష్ట్ర సరిహద్దు వరకు జాతీయ రహదారి 363లో 94.6 కిలో మీటర్ల పొడువుతో రూ.3,526 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టామన్నారు. నిర్మల్-ఖానాపూర్ సెక్షన్‌లో జాతీయ రహదారి 61లో 17.79 కిలో మీటర్ల పొడువుతో రూ.127 కోట్ల వ్యయంతో రెండు వరుసల పేవ్డ్ షోల్డర్‌తో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. నాగపూర్-హైదరాబాద్ సెక్షన్‌లో జాతీయ రహదారి 44లో కిలోమీటర్ పొడవుతో రూ.29 కోట్ల వ్యయంతో అండర్ పాస్ నిర్మాణం, రెండు కిలోమీటర్ల పొడవుతో రూ.18 కోట్ల వ్యయంతో సర్వీసు రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనుసూయ(సీతక్క), ఆదిలాబాద్, పెద్దపల్లి ఎంపీలు గొడెం నగేష్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, రామారావు పటేల్, రోడ్డు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌ణగర్ డివిజన్ అటవీ అధికారి సుశాంత్ బోగాడే, జాతీయ రహదారుల సంస్థ అధికారులు శివశంకర్, రోడ్డు భవనాల శాఖాధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, మే 5(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 363 ప్రారంభోత్సవానికి హెలికాప్టర్ ద్వారా హెలిప్యాడ్‌కు చేరుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారులు ఘన స్వాగతం పలికారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్కలను ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం..

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్, కరీంనగర్, మంచిర్యాల రాజీవ్ రహదారి అధ్వానంగా ఉందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. రాజీవ్ రహదారి రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒకప్పుడు వెనుక బడిన జిల్లా అని రోడ్లు రహదారుల వ్యవస్థ అధ్వానంగా ఉండేదని గత పాలకులు జిల్లాను వెనుకబడేశారన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని అనేక సందర్భాల్లో ప్రధాని మోదీ సైతం ఇదే మాట చెప్పారన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తామని ఆ తర్వాత అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు.

మోదీ నాయకత్వంలో ఎన్నో ప్రాజెక్టులు

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు, రైల్వే, ఎరువుల కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్‌ల తయారీ, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కేంద్రమంత్రి నితిన్ గడ్కరి సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేశామని, పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులు పొందిన తరువాత రహదారుల విస్తరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆ దిశగా కేంద్రమంత్రి దృష్టి సారించి త్వరగా అనుమతులు లభించే విధంగా సహరించాలని కోరారు.

అటవీ అనుమతులు త్వరగా పూర్తిచేయాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొంత వెనుకబడి ఉందని, జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాల్లో అటవీ శాఖ అనుమతులు లేకపోవడంతో రహదారుల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధి బాటలు పడుతాయని అన్నారు.

జాతీయ రహదారి నిర్మాణంతో మేలు

- ఎంపీ గొడెం నగేష్



ఉట్నూర్, ఆసిఫాబాద్ మీదుగా గచ్చిరోలి జిల్లా అళ్లపల్లి వరకు జాతీయ రహదారి నిర్మాణం చేసి అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈక్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రయాణం సులభతరం

ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



మంచిర్యాల నుంచి వాంకిడి మండలం సరిహద్దు వరకు జాతీయ రహదారి నిర్మించడం ద్వారా కాగజ్‌నగర్ నుంచి మంచిర్యాల, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు చాలా సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణంలో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ జిలాలో అన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించాలని, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి



జాతీయ రహదారి నిర్మాణం పనులలో కొంతపని మిగిలి ఉందని, గ్రామాల సర్వీసు రోడ్లను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఆసిఫాబాద్ నుంచి ఉట్నూర్ వరకు రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు.

భూభారతి దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

పెంచికల్‌పేట మే 5 (ఆంధ్రజ్యోతి): భూభారతి పైలట్ మండలంగా పెంచికల్‌పేట ఎంపికైంది. భూభారతి దరఖాస్తుల స్వీకరణ సోమవారం మండలంలోని దర్గపల్లి, చెడువై, ఆగర్‌గుడ గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు. మూడు గ్రూపులుగా ఏర్పడి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలపై రైతులు అధికారులకు దరఖాస్తులు అందించారు. ఇదే గ్రామాల్లో మంగళవారం కూడా దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో కొనసాగుతుందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, తహసీల్దార్లు సరిత, శ్రీనివాస్, ఎంపీడీవో ఆల్బర్ట్, అధికారులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారిని డాక్టర్ భవిత

సిర్పూర్(టి), మే 5 (ఆంధ్రజ్యోతి): పశువులకు వేసే వ్యాక్సినేషన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ భవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పశువులకు టీకాలు వేశారు. ఈ వ్యాక్సినేషన్ 15 వరకు కొనసాగుతుందని రైతులు తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. ఆమె వెంట గోపాలమిత్ర సిబ్బంది భాస్కర్, నాందేవ్ తదితరులు ఉన్నారు.

బీసీల వాటా సాధించేవరకు పోరాటం

- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్



బీసీ మేల్కొలుపు యాత్రను ప్రారంభిస్తున్న జక్కని సంజయ్‌కుమార్, నాయకులు

వాంకిడి, మే 5 (ఆంధ్రజ్యోతి): జనాభా ప్రాతిపాదికన బీసీలకు విద్యా, ఉద్యోగ, వ్యాపార రాజకీయ రంగాల్లో రావాల్సిన వాటా సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ తెలిపారు. మేమెంతో మాకంతా వాటా నినాదంతో బీసీ మేల్కొలుపు యాత్రను సోమవారం ఆయన వాంకిడి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలు సరైన అవకాశాలు లేక అన్నిరంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారన్నారు. ఈ దేశానికి మూలనివాసులైన మెజారిటీ ప్రజలు బీసీలని స్వతంత్ర భారత దేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కన బెట్టి కార్పొరేటీకరణకు బెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని అయన పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించి జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన సాధనకోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్నా ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడంలేదన్నారు. బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారుసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందన్నారు.

విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ సామాజిక రంగాల్లో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తి లభిస్తుందన్నారు. బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. బీసీ ఉద్యమాన్ని పల్లెల్లో బలోపేతంచేసి బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ స్ఫూర్తితో ఆయన స్వగ్రామమైన వాంకిడి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ యాత్ర ఆలంపూర్‌లో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన్ రాజు, వివిధ సంఘాల నాయకులు జినుకల లక్ష్మణరావు, జగవెల్లి మనోహర్, చిలుకమారి శ్రీనివాస్, చిదురాల సతీష్, గుర్నులే నారాయణ, మహోల్‌కార్ అశోక్, జాబిరే పెంటు, జైరాం, బండే తుకారాం, సతీష్ పాల్గొన్నారు.

నేడు పూలాజీబాబా ధ్యాన కేంద్రం వార్షికోత్సవం

కెరమెరి, మే 5(ఆంధ్రజ్యోతి): గోయగాం గ్రామంలోని మంగళవారం సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్ర 15వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామ పటేల్ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజారోహణ, భజన, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాబా తనయులు కేశవరావు, వామన్‌రావు పాల్గొనున్నట్లు తెలిపారు.

ఈదురు గాలులతో కూడిన వర్షం

ఆసిఫాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో సోమవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఒక్కసారిగా అకాశం మేఘావృతమై ఈదురు గాలులు వీచాయి. అరగంట పాటు వర్షం కురియడంతో ఎండ వేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందారు.



జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం


సైడ్ డ్రైనేజీలు నిర్మించాలని రాస్తారోకో



రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

వాంకిడి, మే 5 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలో నిర్మించిన నాలుగు వరుసల జాతీయ రహదారి ఇరు పక్కల సైడ్ డ్రైనేజీలు నిర్మించడంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు విస్మరించారని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ మద్దతు తెలిపి రహదారికి ఇరుపక్కల డ్రైనేజీ నిర్మించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధంగా తయారవుతున్నాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్‌నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టాలెంట్ టెస్ట్



ప్రశ్నాపత్రాలు విడుదల చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మే 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టు ప్రశాంతంగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయబాబు ప్రశ్నాపత్రాలను ప్రారంభించగా 87 మంది విద్యార్థులకు 81 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలో మంచి ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ఐదో తరగతి నుంచి డిగ్రీ వరకు హాస్టల్ వసతితో కూడిన ఉచిత నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శాంతికుమారి, ఉపాధ్యక్షుడు ఇందురావ్, జిల్లా కార్యదర్శి రాజ్‌కమలాకర్‌రెడ్డి, దుర్గయ్య, నాయకులు తిరుపతి, సంతోష్, తిరుపతి, భరత్, ప్రశాంత్, అనిత, రంగయ్య, శివ, సాయి పాల్గొన్నారు.